క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నల్లగొండ : 11కేవీ గొల్లగూడ ఫీడర్ పరిధిలో రోడ్డు విస్తరణ, లైన్ షిఫ్ట్ పనుల నేపథ్యంలో ఆదివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ డీఈఈ వేణుగోపాలచార్యులు శనివారం ఒకప్రకటనలో తెలిపారు.ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు విద్యుత్‌సరఫరాలో అంతరాయం ఏర్పడుతందని పేర్కొన్నారు. మిర్యాలగూడ రోడ్, బీటీఎస్, దుర్గా కాలనీ, కలెక్టరేట్, ఫారెస్ట్ ఆఫీస్ రోడ్, శివాలయం, డైట్ సమీప ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు. వినియోగదారులు విద్యుత్ అధికారులకు సహకరించాలని కోరారు.

ఈదులూరులో నేడు కంటి వైద్యశిబిరం

కట్టంగూర్ : మండలంలోని ఈదులూరు గ్రామంలో ఆదివారం లయన్స్ క్లబ్ ఆఫ్ కట్టంగూర్ కింగ్స్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు ఆ క్లబ్ మండల అధ్యక్షుడు చిక్కు శేఖర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సూర్యాపేట లయన్స్ కంటి ఆస్పత్రి సహకారంతో ఈదులూరు గ్రామ పంచాయతీ కార్యాలయంలో వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు తెలిపారు. కంటి సమస్యలున్న వారు ఆధార్ కార్డుతో వచ్చి పరీక్షలు చేసుకొని ఉచితంగా మందులు, కళ్లఅద్దాలను పొందాలని, ఆపరేషన్ అవసరం ఉన్నవారికి ఉచితంగా ఆపరేషన్ చేయనున్నట్లు తెలిపారు.

వెలిమినేడు వాసికి డాక్టరేట్


పబ్బు దేవేందర్

చిట్యాల : మండలంలోని వెలిమినేడు గ్రామానికి చెందిన పబ్బు దేవేందర్‌కు ఉస్మానియా యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ అందుకున్నాడు. ఆయన అసిస్టెంట్ ప్రొఫెసర్ చల్లమల్ల వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో పొలిటికల్ సైన్స్‌లో తెలంగాణలో వెనకబడిన తరగతుల రాజకీయ అవగాహన, భాగస్వామ్యంలో గౌడ సమాజంపై చేసిన పరిశోధనకుగాను యూనివర్సిటీ అధికారులు డాక్టరేట్ అందించారు. ఆయన ప్రస్తుతం చౌటుప్పల్ మండలం లింగోటం గ్రామంలోని జెడ్పీహెచ్ఎస్‌లో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వర్తిస్తున్నాడు. దేవేందర్‌కు డాక్టరేట్ రావడంపై ఆయన స్నేహితులు హర్షం వ్యక్తం చేశారు.

విద్యుదాఘాతంతో గేదె మృతి

రామగిరి (నల్లగొండ): నల్లగొండ పట్టణంలోని గిరక బావి గూడెం సమీపంలో బండారు రమణమ్మకు చెందిన గేదె శనివారం మేత కోసం వెళ్లి కరెంటు తీగ తగిలి విద్యుదాఘాతానికి గురై మృతి చెందింది. గేదే విలువ రూ. 1, 20, 000 ఉంటుందని, తనకు నష్టపరిహారం చెల్లించాలని బాధితురాలు వేడుకున్నారు.

నూతన కమిటీ ఎన్నిక


మాట్లాడుతున్న మొహినుద్దీన్

నల్లగొండ : ఇందిరా ప్రియదర్శిని అంగన్‌వాడీ టీచర్స్ వర్కర్స్ యూనియన్ జిల్లా నూతన కమిటీని శనివారం నల్లగొండలోని ఐఎన్‌టీయూసీ 327 విద్యుత్ కార్మికుల యూనియన్ కార్యాలయంలో ఎన్నుకున్నారు. సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండీ మొహినుద్దీన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల్లో జిల్లా అధ్యక్షురాలిగా దేవి రెడ్డి లక్ష్మి, ప్రధాన కార్యదర్శిగా మంచుకొండ విజయ, ఉపాధ్యక్షురాలిగా పోలిశెట్టి యాదమ్మ, సహాయ కార్యదర్శిగా పెన్న మాధవి, కోశాధికారిగా కౌసర్ బేగములు ఎన్నికయ్యారు. ఈ సమావేశంలో ఐఎన్టీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సుంకిశాల వెంకన్న, ఉద్యోగ సంఘ నాయకులు ఎండీ మహమూద్ జమాల్, తెలంగాణ స్టేట్ జాయింట్ సెక్రెటరీ జూలకంటి మల్లేశ్వరి పాల్గొన్నారు.

రోడ్డుపై గుంతలు పూడ్చివేత

● స్వచ్ఛంద సేవలో ఆటో డ్రైవర్లు


ఏపూరులో రోడ్డుపై ఏర్పడిన గుంతలను పూడ్చుతున్న ఆటో డ్రైవర్లు

చిట్యాల: మండలంలోని ఏపూరు గ్రామానికి వెళ్లే గుండ్రాంపల్లి -ఏపూరు రోడ్డులో ఇటీవల కురిసిన వర్షాలకు గుంతలు మారింది. దీంతో ఆటోలతో పాటు ఇతర వాహనాదారులు ఇబ్బందుల పడ్డారు. దీంతో ఆ గ్రామానికి చెందిన ఆటో యూనియన్ ప్రతినిధులు గణేష్, బాతరాజు దనుంజయ్య, తామ్ర మల్లేష్, బతరాజు నర్సింహులు ఆ రోడ్డుపై పడిన గుంతలను సిమెంటుతో శనివారం పూడ్చి వేశారు. దీంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

వైభవంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు


నల్లగొండ పట్టణంలోని యాదవ సంఘ భవనం వద్ద ఉట్లు కొట్టే కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్


నల్లగొండ : ఆర్టీసీ కాలనీలోని శ్రీకృష్ణుడి ఆలయం వద్ద..

శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. యాదవ సంఘాల ఆధ్వర్యంలో ఉట్లు కొట్టారు. పలు కృష్ణుడి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నకిరేకల్‌లో ఎమ్మెల్యే వేముల వీరేశం ఉట్టికొట్టే కార్యక్రమాన్ని ప్రారంభించారు.

\- సాక్షి, నెట్‌వర్క్


నకిరేకల్ : ఉట్లు కొట్టే కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం


చిట్యాలలో..


కేతేపల్లిలో..


కట్టంగూర్ : లక్ష్మీనారాయణ ఆలయం ఎదుట ఉట్లు కొడుతున్న యాదవులు


నకిరేకల్ : గోపూజలో పాల్గొన్న వాసవి క్లబ్ ప్రతినిధులు

గ్రామాల్లో పారిశుద్ధ్యాన్ని మెరుగుపర్చాలి


గట్టుప్పల్ : సర్వే చేస్తున్న సీపీఎం నాయకులు


కేతేపల్లి : బురదమయంగా మారిన రోడ్డును పరిశీలిస్తున్న సీపీఎం నాయకులు

కేతేపల్లి : గ్రామాల్లో పారిశుద్ధ్యాన్ని మెరుగు పరిచేందుకు అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు బొజ్జ చినవెంకులు కోరారు. సీపీఎం ఇంటింటికి కార్యక్రమంలో భాగంగా శనివారం ఆ పార్టీ నాయకులు కేతేపల్లిలోని 9వ వార్డులో పర్యటించి ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ప్రత్యేక అధికారులు పర్యవేక్షణ లేకపోవడంతో పారిశుద్ధ్య నిర్వహణ అధ్వానంగా మారిందన్నారు. అధికారులు వెంటనే స్పందించి కాలనీలో పారిశుద్ధ్య చర్యలు చేపట్టి ప్రజలు అనారోగ్యం బారిన పడకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి సీహెచ్.లూర్దుమారయ్య, నాయకులు ఎల్.రాజు, వి.సాడయ్య, చెరుపల్లి లింగయ్య, అంజయ్య పాల్గొన్నారు.

సీపీఎం ఆధ్వర్యంలో సర్వే..

నల్లగొండ టౌన్: ప్రజా సమస్యలపై సీపీఎం ఆధ్వర్యంలో సర్వే చేపట్టారు. శనివారం నల్లగొండలోని మైనార్టీ గురుకుల బాలికల పాఠశాల నిర్మాణానికి వేసిన శిలాఫలకాన్ని ఆపార్టీ నాయకులు పరిశీలించారు. పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు ఎండి సలీం, పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్యలు మాట్లాడారు. శిలాఫలకం శిథిలావస్థకు చేరిందే తప్ప పాఠశాలకు పునాది రాయి కూడా పడలేదన్నారు. ప్రభుత్వం మైనారిటీ బాలికల గురుకుల పాఠశాల నిర్మాణం చేసి బాలికల విద్య కొనసాగేలా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో తుమ్మల పద్మ, అవుట రవీందర్ ,గాదె నరసింహ, సలివోజు సైదాచారి, గంజి రాజేష్, పాల్గొన్నారు.

గట్టుప్పల్ : స్థానిక సంస్థల ఎన్నికలల్లో అభివృద్ధి చేయని ప్రజాప్రతినిధులను ఓటుతో తరిమి కొట్టాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు బండ శ్రీశైలం పిలుపునిచ్చారు. ప్రజాసమస్యలను గుర్తించేందుకు సీపీఎం ఆధ్వర్యంలో సర్వే కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మండల కేంద్రంలో కనీస సౌకర్యాలు లేక స్థానికులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. సమస్యల పరిష్కారానికి సెప్టెంబర్ 1న తహసీల్దార్ కార్యాలయాల ఎదుట ధర్నా చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు మండల కార్యదర్శి కర్నాటి మల్లేశం, జిల్లా నాయకులు చాపల మారయ్య , టౌన్ కార్యదర్శులు కర్నాటి సుధాకర్ , పెద్దగాని నరసింహ, అచ్చిన శ్రీనివాస్, కర్నాటి వెంకటేశం, ఎండీ రబ్బాని, కర్నాటి యాదయ్య, విశ్వనాథ చారి తదితరులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనం అపహరణ

మర్రిగూడ : మండల కేంద్రానికి చెందిన ఐతగోని నరసింహ హీరోహోండా ద్విచక్ర వాహనం (ఏపీ 11ఏఎఫ్3546) రోజుమాదిరిగానే శుక్రవారం తన ఇంటి ముందు రాత్రి సమయంలో నిలిపి ఉంచాడు. తెల్లవారుజామున లేచి చూసే సరికి వాహనం కనిపించలేదు. దీంతో స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు బాధితుడు నరసింహ తెలిపారు. వాహనం ఆచూకీ తెలిసిన వారు స్థానిక పోలీస్ స్టేషన్‌ను లేదా 7893937778 నంబర్‌ను సంప్రదించాలని కోరాడు.

ఎల్‌ఓసీ అందజేత


బాధితులకు ఎల్‌ఓసీని అందజేస్తున్న ఎమ్మెల్యే

కేతేపల్లి : మండల కేంద్రానికి చెందిన పోతెపాక రాములు అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందున్నారు. ఆయన వైద్య ఖర్చుల నిమిత్తం ఎమ్మెల్యే చొరవతో సీఎం సహాయ నిధి నుంచి ముందస్తుగా మంజూరైన రూ.2.70 లక్షల ఎల్‌ఓసీ పత్రాన్ని శనివారం ఆయన బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే వీరేశం మాట్లాడారు. ప్రభుత్వం చేసిన సాయాన్ని బాధితులు సద్వినియోగం చేసుకుని త్వరితగతిని అనార్యోగం నుంచి కోలుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇనుపాముల మాజీ ఎంపీటీసీ బొజ్జ సుందర్, కాంగ్రెస్ నాయకులు మట్టి సాల్మన్, మనిమద్ది వేణు తదితరులు పాల్గొన్నారు.

చొల్లేడు పాఠశాల అభివృద్ధికి రూ.లక్ష విరాళం


ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి చేతుల మీదుగా విరాళం అందజేస్తున్న వంగూరి అశోక్

మునుగోడు : మండలంలోని చొల్లేడు గ్రామ ప్రాథమిక పాఠశాల అభివృద్ధికి ఆ గ్రామానికి చెందిన కాంగ్రెస్ యువ నాయకుడు వంగూరి అశోక్ రూ. 1లక్ష విరాళం అందజేశాడు. ఇటీవల స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ తమ గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలను చందాలు వేసుకొని అభివృద్ధిచేయాలని సూచించాడు. దీంతో అశోక్ స్పందించి రూ.లక్ష విరాళాన్ని ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి చేతుల మీదుగా ఉపాధ్యాయులు అందజేశాడు. ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డితోట పాటు ఆగ్రామ, మండల నాయకులు, అశోక్‌ని ప్రత్యేకంగా అభినందించారు.

ఒకే గదిలో రెండు అంగన్ వాడీ సెంటర్లు


వెల్మకన్నెలో ఒకే గదిలో ఉన్న రెండు సెంటర్లు

గట్టుప్పల్ : మండలంలోని వెల్మకన్నె గ్రామంలో రెండు అంగన్ వాడీ కేంద్రాలు ఒకే గదిలో కొనసాగుతున్నాయి. ఇటు చిన్నారులకు.. అటు టీచర్లకు, తల్లులకు ఇబ్బదులు తప్పడం లేదు. గతంలో అంగన్ వాడీ 1 సెంటర్‌కు ప్రాథమిక పాఠశాలలో ఓ గదిని నిర్మాణం చేసి ఇచ్చారు. 2వ సెంటర్‌కు అదనపు గది లేక పోవడంతో రెండు సెంటర్లు ఆ గదిలోనే నిర్వహిస్తున్నారు. ఇరుకు గదిలో 30మంది చిన్నారులకు అక్షరాలు, ఆట, పాటలు నేర్పడం కష్టంగా మారింది. దీనికి తోడు తల్లులు, బాలింతలకు పౌష్టిక ఆహారం అందించేందుకు ఇబ్బందులు తప్పడం లేదు. అదనపు గది ఏర్పాటు చేయాలని టీచర్లు కోరుతున్నారు.

విద్యార్థులకు స్కూల్ బ్యాగుల పంపిణీ

నార్కట్‌పల్లి: మండలంలోని నక్కలపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు శనివారం భారతీయ విద్యాభవన్ పాఠశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్ బండ రమాదేవి రూ. 50వేల విలువ గల స్కూల్ బ్యాగులు, జామెట్రీ బాక్సులు, సోషల్ ల్యాబ్ పరికరాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి, వారికి అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు ఎల్లప్పుడు తమ సహకారం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవిబాబు, ఉపాధ్యాయులు చిలుముల బాల్ రెడ్డి, నాగిరెడ్డి, లలిత, వెంకటాచారి, మాధవి పాల్గొన్నారు.

ముత్యాలమ్మ బోనాలు

కనగల్: మండలంలోని బుడుమర్లపల్లి గ్రామంలో శ్రావణమాసం సందర్భంగా శనివారం గ్రామదేవత ముత్యాలమ్మకు మహిళలు అధిక సంఖ్యలో ఊర బోనాలను సమర్పించారు. బోనమెత్తిన మహిళలు బొడ్రాయి వద్దకు చేరుకొని అటు నుంచి గ్రామ శివారులోని ముత్యాలమ్మ ఆలయానికి డప్పు చప్పులతో ఊరేగింపుగా వెళ్లారు. అనంతరం అమ్మవారికి నైవేద్యాన్ని సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.ఈ కార్యక్రమంలో కందుల మారయ్య, కారింగ్ సతీష్ గౌడ్, బొడ్డుపల్లి శ్రీనివాస్, కారింగ్ వెంకన్న, సైదులు, నగేష్ , మామిడాల నరసింహ, శివ, కొమ్మగోని జానయ్య గౌడ్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.


బుడుమర్లపల్లిలో బోనాలతో ఊరేగింపుగా వెళ్తున్న మహిళలు, యువకులు

మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం కృషి

● తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్


రోడ్డు నిర్మాణ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మందుల సామేల్

శాలిగౌరారం : మౌలిక వసతుల కల్పనకు సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. మండలంలోని వల్లాల నుంచి జోలంవారి గూడెం వరకు మూడు కిలోమీటర్లు పంచాయతీరాజ్‌శాఖ నిధుల నుంచి రూ.2.30 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న బీటీ రోడ్డు పనులను శనివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూర్తి నాణ్యతా ప్రమాణాలతో రోడ్డు నిర్మాణం చేపట్టాలని అధికారులకు, కాంట్రాక్టర్‌కు సూచించారు. నిర్మాణ పనులు లోపభూయిష్టంగా ఉంటే కఠిన చర్యలు తప్పవన్నారు. రోడ్డులో ఓ మూలమలుపు వద్ద కోత గురైన మట్టిని పరిశీలించి రోడ్డు అంచు మట్టి కోతకు గురికాకుండా గ్రానేట్‌తో రిటేట్‌మెంట్ నిర్మాణం చేపట్టాలన్నారు. నిర్ణీత కాలంలో రోడ్డు నిర్మాణ పనులు పూర్తిచేయాలని అదేశించారు. వల్లాల నుంచి కట్టంగూరు మండలం చెర్వుఅన్నారం గ్రామం వరకు ఉన్న రోడ్డు మార్గం కంపచెట్లు అల్లుకుపోవడంతో పాటూ పూర్తి గుంతలమయంగా మారిందని ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా రోడ్డును పరిశీలించి నిధుల మంజూరు కోసం నివేదిక అందజేయాలని పంచాయతీరాజ్ అధికారులకు ఆదేశించారు. ఎమ్మెల్యే వెంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాదూరి శంకర్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కందాల సమరం రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బొల్లికొండ గణేశ్, స్థానిక మాజీ సర్పంచ్ షేక్ ఇంతియాజ్, మాధారంకలాన్ మాజీ ఎంపీటీసీ నోముల జనార్ధన్, భూపతి వెంకటేశ్వర్లు, మాదగోని రామలింగం, చింత ధనుంజయ్య, అరుణ్, కృష్ణ, గోపి తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం


మహేశ్ కుటుంబ సభ్యులకు నగదు అందజేస్తున్న రామకృష్ణగౌడ్

శాలిగౌరారం : ఆర్థిక ఇబ్బందులతో మూడురోజుల క్రితం రైలుకిందపడి ఆత్మహత్యకు పాల్పడిన మండలకేంద్రానికి చెందిన కబడ్డీ క్రీడాకారుడు బండారు మహేశ్ కుటుంబానికి మండలంలోని ఇటుకులపహడ్‌కు చెందిన చైత్ర ఫౌండేషన్ చైర్మన్ యంగలి రామకృష్ణగౌడ్ శనివారం రూ.10 వేలు ఆర్థిక సాయం అందించారు. మహేశ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఆయన బాధిత కుటింభీకులను ఓదార్చి ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఉపాధ్యాయుడు బల్లెం వెంకటయ్య బండారు మహేశ్ కుటుంబానికి శనివారం రూ.10వేలు అందజేశారు. అదేవిధంగా మహేశ్ కుమారుడుని 10వ తరగతివరకు సొంత ఖర్చులతో చదివించనున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమాల్లో కూతాటి సోమయ్య, బుడిగె శ్రీనివాసులు, డెంకెల సత్యానారాయణ, వడ్లకొండ పరమేశ్, చిత్తలూరి శ్రీనివాసులు, జీడికల్లు. శంకర్, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభ గల విద్యార్థులను ప్రోత్సహించాలి


నార్కట్‌పల్లి : విద్యార్థులకు నగదు బహుమతులు అందజేస్తున్న వేముల పుష్ప, స్వాన్ సభ్యులు


నకిరేకల్ : చందుపట్లలో ప్రతిభా పురస్కారాలు అందజేస్తున్న డాక్టర్ శ్రీరంగాచార్యులు

నార్కట్‌పల్లి : ప్రతిభ గల విద్యార్థులకు ప్రోత్సాహం అందిస్తే మరింత ఉత్సాహంతో ఉన్నత స్థానాలకు చేరుతారని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సతీమణి వేముల పుష్ప అన్నారు. ఆమె శనివారం స్వాన్ ఆధ్వర్యంలో దాతలు ఐతరాజు యాదయ్య, మామిడి సుధాకర్ రెడ్డి, ముజీబ్‌లు సహకారంతో పదో తరగతి పరీక్ష ఫలితాల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు నగదు బహుమతులు అందజేసి మాట్లాడారు. 2025 మార్చిలో నార్కట్‌పల్లి హైస్కూల్లో పదో తరగతిలో మొదటి ర్యాంకు సాధించిన విద్యార్థికి రూ. 10వేలు, రెండో ర్యాంకు సాధించిన విద్యార్థికి రూ. 5వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం రాములు, స్వాన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మామిళ్ల సత్తిరెడ్డి, స్వాన్ టీం సుధాకర్ రెడ్డి, గూడూర్ అంజిరెడ్డి, కన్నబోయిన నరసింహ, మెరుగు శ్రవణ్ కుమార్, నూకల జానయ్య, దామెర ఉదయ్ కుమార్, నాగరాజు, ప్రశాంతి పాల్గొన్నారు.

ప్రతిభా పురస్కారాలు అందజేత

నకిరేకల్ : మండలంలోని చందుపట్ల జెడ్పీ హైస్కూల్‌లో గతేడాది పదో తరగతిలో ప్రథమ స్థానం సాధించిన జ్యోతికి రూ.10 వేలు, ద్వితీయ స్థానంలో నిలిచిన కొల్లు మణికంఠకు రూ. 5వేల చొప్పున శనివారం స్థానిక ప్రముఖ సాహితీ వేత్త డాక్టర్ శ్రీరంగాచార్య ప్రతిభా పురస్కారాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల హెచ్ఎం నర్సింహ్మా, ఉపాధ్యాయులు శ్రీపాద నాగేంద్ర ప్రసాద్, సత్యనారయణ, మాజీ ఎంపీటీసీ ఇమడపాక లక్ష్మీ వెంకన్న, స్థానికులు జిల్లా జానయ్య, టంగూటూరి సైదులు, చింతమల్ల శ్రీను, జిల్లా సందీప్, గంట అంజయ్య, జిల్లా వీరయ్య పాల్గొన్నారు.

గుంతల రోడ్డుతో అవస్థలు


నకిరేకల్ ప్రధాన కూడలి నుంచి మూసీ రోడ్డులో ఏర్పడిన గుంతలు


చికెన్ మార్కెట్ ఎదుట మూసీ వైపు వెళ్లే రోడ్డు దుస్థితి

● అధ్వానంగా మూసీ రహదారి
● వర్షం వస్తే గుంతల్లో నీరు నిల్వ
● వాహనాల రాకపోకలకు ఇబ్బందలు

నకిరేకల్ : నిత్యం రద్దీ గా ఉండే మూసీ రోడ్డు గుంతలమయంగా మారడంతో అటు వావనదారులు, పాదచారులకు ఇబ్బందులు తప్పడం లేదు. ఈ రోడ్డు గుండా మూసీ ప్రాజెక్టుతో పాటు నకిరేకల్ మండలం నోముల, పాలెం, వల్లాభాపురం, ఓగోడు, నడిగూడెం, టేకులగూడెం, కేతేపల్లి మండలం గుడివాడ, బొప్పారం, కాసనగోడు, సూర్యాపేట జిల్లా అర్వపల్లి మండల ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారు. మూసీ ప్రాజెక్టుకు వెళ్లే ప్రధాన రహదారి నకిరేకల్ పట్టణం ప్రధాన కూడలిలో కొంత మేరలో అధ్వానంగా ఉంది. 15ఏళ్ల నుంచి తరచూ ఇలా గుంతలు పడి ఉండటం. ఆ తరువాత శాశ్వత పరిష్కారం చూపకుండా తాత్కలికంగా గుంతలు పూడ్చి వదిలేస్తున్నారు. ప్రతి ఏటా వర్షం కాలంలో వస్తే మళ్లీ గుంతల ఏర్పడి నీరు నిల్వ ఉండి దర్శనిస్తుమిస్తున్నాయి. ఈనీటిలో నుంచి వావనాదారులు వెళ్తున్నప్పుడు పాదచారుల మీద బురద పడుతోంది..పట్టణంలోని మూసీ రోడ్డు ఆర్ అండ్ బీ పరిధిలో ఉంది. పట్టణంలో మెయిన్ సెంటర్ నుంచి రెండు వైపులా మూసీ వైపు వెళ్లేందుకు దారులు ఉన్నాయి. ఒకటి బీటీ కాగా మరోకటి చికెన్ మార్కెట్ వెంట మట్టి రోడ్డు ఉంది. కేవలం వంద మీటర్ల మేర రెండు దారులు గుంతలు పడ్డాయి. గత 2015 లోనే మూసీ రోడ్డును పట్టణం శివారు వరకు మూడు కీలోమీటర్ల మేర రెండు వరుసలుగా విస్తరించారు. ప్రధాన కూడలికి వెళ్లే వంద మీటర్ల మేర రోడ్డు విస్తరించలేదు. ఈ రెండు దారుల్లో గుంతలు ఏర్పడటంతో అందులో వర్షం నీరు నిల్వ ఉండి రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ప్రత్యేకించి వర్షం వరద నీటితో మూసీ ప్రాజెక్టు గేట్లు ఎత్తడంతో పాటు, నిండుగా ఉన్న ప్రాజెక్టును సందర్శించేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వస్తున్న సందర్శకులు ఇబ్బందులు తప్పడం లేదు. కొద్ది మేరలో గుంతలు పడి ఉన్న బీటీతో మరమ్మతులు చేయడంలో సంబంధిత అధికారులు దృష్టి సారించడం లేదు.

మరమ్మతులు చేపట్టాలి



నకిరేకల్ లోని ప్రధాన కూడలి నుంచి మూసీ రోడ్డు పూర్తిగా గుంతలు ఏర్పడి ఇబ్బందులు పడుతున్నాం. ప్రతి ఏటా వర్షాకాలంలో ఈ సమస్య ఎదరవుతుంది. ఈరోడ్డులో బీటీతో శాశ్వత పరిష్కారం చూపాలి.

చనగాని మార్కండేయులు, నకిరేకల్